క్లుప్తంగా

సీఐకి సన్మానం



ధర్మసాగర్: నూతన సీఐగా బాధ్యతలు స్వీకరించిన శ్రీధర్‌రావును మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు పెసరు రమేష్ ఆధ్వర్యంలో ప్రజాప్రతినిదులు, నాయకులు శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సీఐకి పూలబొకే అందించి శాలువాతో సన్మానించారు. సీఐని కలిసిన వారిలో వివిధ గ్రామాల సర్పంచ్‌లు ఎర్రబెల్లి శరత్, అవనివిప్ల వ్‌కుమార్‌రెడ్డి, మునిగాల యాకూబ్, వాంకుడోతు రాజమణిమొగిలి, కందుకూరి వినోద, మాదాసి అరుణ, చిర్ర రజిత, ఎంపీటీసీలు వల్లపురెడ్డి రమాదేవి, కరుణాకర్‌రెడ్డి, మాజీ ఎంపీపీ యాదగిరి, మాజీ సర్పంచ్‌లు నర్సింహారెడ్డి, నాగరాజు, మహేందర్, రమేష్, బీఆర్‌ఎస్ ముఖ్య నాయకులు, కుల సంఘాల పెద్దలు తదితరులు ఉన్నారు.

వైద్య శిబిరం ఏర్పాటు



పరకాల: భారీ వర్షాల కారణంగా సీజనల్ వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉండటంతో మండలంలోని రాయపర్తి పీహెచ్‌సీ వైద్యులు స్థానిక పాలిటెక్నిక్ కళాశాలలో శనివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. జ్వరం, జలుబు, మలేరియా, డెంగీ, డయేరియా వ్యాధుల బారిన పడకుండా జాగ్రత్తలు వహించాలి సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వంశీరెడ్డి, పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సీఐ మల్లేష్‌కు సన్మానం



శాయంపేట : పరకాల రూరల్ సీఐగా బాధ్యతలు చేపట్టిన మల్లేష్‌ను జాగృతి యువత రాష్ట్ర నాయకుడు అమ్మ అశోక్ శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శాలువాతో సన్మానించి పూల మొక్క అందించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మంద రత్నాకర్, పురాణం చంద్రశేఖర్, శ్రీకాంత్, మనోజ్, రాజు తదితరులు పాల్గొన్నారు.

బీఎస్పీ నాయకుల ప్రార్థనలు



పరకాల: బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్‌ఎస్ ప్రవీణ్‌కుమార్ ముఖ్యమంత్రి కావాలని కోరుతూ ఆ పార్టీ పరకాల అసెంబ్లీ అధ్యక్షుడు ఎల్తూరి శ్రీనివాస్ ఆధ్వర్యంలో వెల్లంపల్లి గ్రామంలో కార్యకర్తలు పీరీల వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేశారు. పీరీలకు నూతన దట్టీలు సమర్పించి మొక్కలు చెల్లించుకున్నారు. బీఎస్పీ నాయకులు అంజద్ పాషా, పెండ్యాల మహేందర్, బొచ్చు రవికుమార్, కాకి శరత్, చంద్ర బలిగల కుమార్, మునిగాల అశోక్, విజయేంద్ర, రవివర్మ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు మరమ్మతులు..



శాయంపేట : ఇటీవల కురిసిన భారీ వర్షాలకు మండలంలోని పెద్దకోడెపాక గ్రామం నుంచి పరకాలకు వెళ్లే బీటీ రోడ్డు భారీ వరద తాకిడికి ధ్వంసమైంది. రెండు రోజులగా రాకపోకలు నిలిచిపోయాయి. శనివారం సర్పంచ్ అబ్బు ప్రకాష్‌రెడ్డి జేసీబీ, డోజర్ సాయంతో కొట్టుకుపోనయిన రోడ్డును మరమ్మతులు చేయించారు. దీంతో వాహనాల రాకపోకలు ప్రారంభమయ్యాయి.

ఆర్థిక సాయం అందజేత



దామెర: ఇటీవల కురిసిన భారీ వర్షాలకు మండల కేంద్రానికి చెందిన దామెర శ్రీనివాస్ ఇళ్లు కూలిపోయింది. విషయం తెలుసుకున్న దళిత బంధు మండల చైర్మన్ గరిగె కృష్ణమూర్తి బాధిత కటుంబాన్ని శనివారం పరామర్శించారు. తమ వంతు సాయంగా 25 కిలోల బియ్యం, కొంత ఆర్థికసాయం అందించారు. భారీ వర్షాలతో నష్టపోయిన బాధితులు అధైర్యపడొద్దని ప్రభుత్వం అండగా నిలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు దామెరుప్పుల శంకర్, గ్రామశాఖ ప్రధాన కార్యదర్శి వేల్పుల ప్రసాద్, నాయకులు గడ్డం సదానందం, మేరుగు సంపత్, వేల్పుల శ్రీనివాస్, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వం స్పందించాలి

కమలాపూర్: గ్రామ పంచాయతీ కార్మికులు 24 రోజుల నుంచి సమ్మె చేస్తున్నా ప్రభుత్వం స్పందించకపోవడం సిగ్గుచేటని ధర్మ సమాజ్ పార్టీ కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు చిలువేరు శ్రీకాంత్ మహరాజ్ విమర్శించారు. మండల కేంద్రంలో పంచాయతీ కార్మికులు చేపట్టిన సమ్మె శనివారంతో 24వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా సమ్మె శిబిరాన్ని ఆ పార్టీ నాయకులు సందర్శించి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పారిశుద్ధ్య కార్మికులంతా నూటికి 90 శాతం మంది దళిత, మాదిగ వర్గాలకు చెందిన వారు ఉన్నారని, కాంట్రాక్ట్, దళారీ వ్యవస్థను రద్దు చేసి ఉద్యోగాలను పర్మనెంట్ చేయాలన్నారు. గ్రామాలు, పట్టణాలను పరిశుభ్రంగా ఉంచే పారిశుద్ధ్య కార్మికులకు వేతనాలు పెంచాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల నాయకులు చిలువేరు రాకేష్, సోమిడి నరేష్, పోడేటి గట్టుమల్లు, బుస్స విష్ణు, గోల్కొండ శ్రీరామ్, బుస్స తిరుపతి, సాగర్, రోహిత్, కిరణ్, గ్రామ పంచాయతీ కార్మికుల సంఘం మండల అధ్యక్షుడు ఇసంపెల్లి అయిలయ్య, కార్మికులు పాల్గొన్నారు.

ఐనవోలు: తమ డిమాండ్లను ప్రభుత్వం నెరవేర్చాలని గ్రామ పంచాయతీ ఉద్యోగ, సిబ్బంది మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట చేపట్టిన సమ్మె కొనసాగుతుంది. జీపీ కార్మికుల సమ్మెకు కాంగ్రెస్ పార్టీ నాయకులు శనివారం మద్దతు తెలిపారు. కార్మికులకు అల్పాహారం అందించి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే జీపీ ఉద్యోగుల న్యాయపరమైన డిమాండ్లను నెరవేర్చుతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మాజీ పీసీసీ కార్యదర్శి మార్నేని వెంకటేశ్వర్‌రావు, జిల్లా ఉపాధ్యక్షుడు రూపిరెడ్డి సాయిరెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు సమ్మెట మహేందర్, నాయకులు బుచ్చిరెడ్డి, చిరంజీవి రెడ్డి, రహీంపాషా, సాంబయ్య, ప్రతాప్, సంపత్, సాయిబాబా, రాజుతో పాటు జీపీ ఉద్యోగ జేఏసీ జిల్లా ప్రధాన కార్యదర్శి గబ్బెట యాకయ్య, మండల అధ్యక్షుడు ఏశోబు, రవి, సుఖేందర్, మల్లేష్, కొమురమ్మ, నితిన్ తదితరులు పాల్గొన్నారు.



కమలాపూర్ : జీపీ కార్మికులకు సంఘీభావం తెలుపుతున్న ధర్మ సమాజ్ పార్టీ నాయకులు



మద్దతు తెలుపుతున్న కాంగ్రెస్ నాయకులు

మహాసభను విజయవంతం చేయాలి

శాయంపేట : ఎస్సీ వర్గీకరణ ధ్యేయంగా హైదరాబాద్‌లో ఆగస్టు రెండో వారంలో నిర్వహించనున్న మాదిగ విశ్వరూప మహాసభను విజయవంతం చేయాలని మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొచ్చు తిరుపతి పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో శనివారం ఆయన విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. మాదిగ చిరకాల ఆకాంక్ష ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణ అన్నారు. బీజేపీ అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లోనే చట్టబద్ధత కల్పిస్తామని హామీ ఇచ్చి ఇప్పటి వరకూ చట్టబద్ధత కల్పించలేదని ఆరోపించారు. లేనిపక్షంలో రానున్న ఎన్నికల్లో బీజేపీకి తగిన బుద్ధిచెబుతామని హెచ్చరించారు. ఎమ్మార్పీఎస్ నాయకులు పెంబర్తి భరత్‌చంద్ర, గోవింద్ పాణి, ప్రేమ్‌కుమార్, అజయ్, కళ్యాణ్, జగన్ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న తిరుపతి

బాధితులను ఆదుకోవాలి

శాయంపేట : రాష్ట్రంలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు వరదలో కొట్టుకుపోయి మృతి చెందిన బాధిత కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని బహుజన సంక్షేమ సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు మొగ్గం సుమన్ డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా వాగులు, చెరువులు, కుంటల కట్టలు తెగిపోవడంతో అనేక గ్రామాలు జలదిగ్బంధంలో చిక్కుకున్నాయని, అనేక మంది చనిపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వాల నిర్లక్ష్యం మూలంగా కాంట్రాకర్లు స్వార్థంతో నాసిరకంగా పనులు చేపట్టడంతో వాగులు, కుంటలు, చెరువులు తెగిపోయి పంట నష్టం, ప్రాణ నష్టం, ఆస్తి నష్టం జరిగిందని వాపోయారు. ఈ విపత్తు మూలంగా ఇళ్లు కోల్పోయిన వారికి ప్రభుత్వం డబుల్ బెడ్రూం మంజూరు చేయాలని, మృతి చెందిన కుటుంబాలకు రూ. 50లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని డిమాండ్ చేశారు.

సీపీని కలిసిన పోలీస్ అధికారులు

వరంగల్ క్రైం: వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఇటీవల జరిగిన బదిలీల్లో వివిధ పోలీస్ స్టేషన్లలో రిపోర్ట్ చేసిన పోలీస్ అధికారులు శనివారం వరంగల్ పోలీస్ కమిషనర్ ఏవీ.రంగనాథ్‌ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలు అందజేశారు. సీపీని కలిసిన వారిలో జనగామ రూరల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఏ.శ్రీనివాస్, కమాండ్ కంట్రోల్ ఇన్‌స్పెక్టర్ సంతోష్, దేవరుప్పుల ఎస్సై శ్రవణ్, జఫర్‌గఢ్ ఎస్సై మహేందర్, శాయంపేట సర్కిల్ ఇన్‌స్పెక్టర్ మల్లేష్ ఉన్నారు.

పట్టించుకోని అధికార పార్టీ నేతలు

వరంగల్: వరంగల్ నగరం వరదలతో ముంపునకు గురై ప్రజలు అల్లాడుతుంటే నగరానికి చెందిన అధికార పార్టీ నేతలు మేయర్ గుండు సుధారాణి, ఎమ్మెల్యేలు దాస్యం వినయ్‌భాస్కర్, అరూరి రమేష్, నన్నపునేని నరేందర్ పట్టించుకోవడం లేదని బీజేపీ వరంగల్ జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి బాకం హరిశంకర్ ఒక ప్రటనలో తెలిపారు. 2021లో వరదల సమయంలో మున్సిపల్ ఎన్నికలు ఉన్న సమయంలో మంత్రి కేటీఆర్‌ను రప్పించి ప్రతీ ఇంటికి రూ.10వేలు ఇస్తామని ప్రకటన చేయించి ఇప్పటివరకు ఇవ్వలేదని పేర్కొన్నారు.

ఎన్జీఓ కాలనీలో 'అక్షరాభ్యాసం'

విద్యారణ్యపురి: ప్రేరణ ఫౌండేషన్ ఆధ్వర్యంలో హనుమకొండలోని ఎన్‌జీఓ కాలనీ సమీపంలోని ఓ వీధిలో పట్టణ మహిళా సమాఖ్య సభ్యుల సహకారంతో పిల్లలు, వయోజనులకు అక్షరాభ్యాసం, చదవడం, రాయడం అనే కార్యక్రమాన్ని శనివారం చేపట్టారు. సెలవు దినాల్లో, తీరిక సమయాల్లో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఈమేరకు పలకలు, పుస్తకాలు, నోట్ పుస్తకాలను పట్టణ మహిళా సమాఖ్య రిసోర్స్ పర్సన్స్ చామంతి, స్వప్న, స్వర్ణ, నాయకులు మేరి, ప్రేరణ ఫౌండేషన్ వ్యవస్థాపకులు ఉపేందర్‌రెడ్డి, రామచంద్రరావు అందించారు.

1న ప్రపంచ ఆటో డ్రైవర్స్ దినోత్సవం

హన్మకొండ: ప్రపంచ ఆటో డ్రైవర్స్ దినోత్సవాన్ని విజయవంతం చేయాలని తెలంగాణ ఆటో డ్రైవర్స్ యూనియన్ రాష్ట్ర అధికార ప్రతినిధి ఇమ్మడిశెట్టి రాజు, కేంద్ర కార్యాలయ ఇన్‌చార్జ్ దారా సూరి పిలుపునిచ్చారు. హనుమకొండలోని యూనియన్ కార్యాలయంలో తెలంగాణ ఆటో డ్రైవర్స్ యూనియన్ ఉమ్మడి వరంగల్ జిల్లా కమిటీ సమావేశాన్ని శనివారం నిర్వహించారు. ఆటో డ్రైవర్స్ దినోత్సవాన్ని విజయంతం చేసేందుకు ప్రతీ ఒక్కరు కృషి చేయాలని ఆయన కోరారు.

బాధితులకు టార్పాలిన్లు పంపిణీ

దామెర: మండలంలోని కోగిల్వాయిలో భారీ వర్షం కారణంగా ఇళ్లు కోల్పోయిన బాధితులకు రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో టార్పాలిన్ కవర్లు అందించారు. ఈ సందర్భంగా జిల్లా రెడ్‌క్రాస్ చైర్మన్ డాక్టర్ పెసరు విజయ్‌చందర్‌రెడ్డి మాట్లాడారు. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా గ్రామంలో గుడిసెలు, ఇళ్లు దెబ్బతిన్న బాధిత కుటుంబాలకు తమవంతు సాయంగా టార్పాలిన్లు అందించామన్నారు. ఆపదలో ఉన్న బాధితులను ఆదుకునేందుకు ప్రతిఒక్కరూ ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మేనేజింగ్ కమిటీ సభ్యుడు ఈవీ శ్రీనివాస్‌రావు, జిల్లా పాలకవర్గ సభ్యులు పుల్లూరి వేణుగోపాల్, బాశెట్టి హరిప్రసాద్, జంగిలి నాగరాజు, జంగిలి రాజేందర్, చుక్క మహేందర్, జంగిలి రవి, రాజు, శ్యామ్, మొగిలి, రవీందర్, రెడ్‌క్రాస్ వాలంటీర్లు గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.



టార్పాలిన్లు పంపిణీ చేస్తున్న రెడ్‌క్రాస్ ప్రతినిధులు

గుడి చెరువుకట్టకు గండి

శాయంపేట : ఇటీవల కురిసిప భారీ వర్షాలతో మండలంలోని పెద్దకోడెపాక గుడి చెరువులో వరద నీరు భారీగా చేరింది. నీటి ప్రవహనికి కట్టకు గండి పడింది. సర్పంచ్ అబ్బు ప్రకాష్‌రెడ్డి నీటిపారుదల శాఖ అధికారులకు సమాచారం అందించారు. అధికారుల ఆదేశాల మేరకు సర్పంచ్ కుడివైపు కట్టకు గండి కొట్టి నీటిని విడుదల చేశారు. కట్టకు పడిన గండిని పూడ్చడానికి జేసీబీ, ట్రాక్టర్లు వెళ్లే పరిస్థితి లేకపోవడంతో రైతులతో కలిసి బస్తాల్లో ఇసుక నింపి మేటలు వేశారు. గుడి చెరువు కింద ఆయకట్టు 800 ఎకరాల సాగు విస్తీర్ణం అవుతుందని, చెరువు కట్ట పూర్తిగా తెగిపోతే సాగునీరు లేకుండా పోతుందని రైతులు ఆందోళన చెందారు. చెరువు కట్ట ప్రమాద పరిస్థితిని తెలుసుకున్న అధికారులు ఇప్పటి వరకూ చెరువును సందర్శించపోవడం శోచనీయమని రైతులు మండిపడుతున్నారు. ఉన్నతాధికారులు స్పందించి చెరువులోని నీటిని కాపాడాలని రైతులు కోరారు.



చెరువు కట్టకు పడిన గండి

'సినారె' సాహిత్యం చిరస్థాయిగా..

కేయూ క్యాంపస్: తెలుగు సాహిత్య వినీలాకాశంలో మహాకవి, జ్ఞానపీఠ అవార్డు గ్రహీత డాక్టర్ సీ.నారాయణ రెడ్డి సాహిత్యం చిరస్థాయిగా నిలిచిపోతుందని హనుమకొండలోని యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ బన్న అయిలయ్య అన్నారు. సినారె జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి కళాశాలలో శనివారం నివాళులర్పించారు. కార్యక్రమంలో తెలుగు విభాగం అధ్యాపకులు డాక్టర్ చిర్ర రాజు, డాక్టర్ మామిడి లింగయ్య, డాక్టర్ కర్రె సదాశివ్, సమ్మయ్య, రాధాకిషన్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

సినారెకు ఘన నివాళి

హన్మకొండ: గొప్ప రచయిత, జ్ఞానపీఠ్ అవార్డు గ్రహీత సీ.నారాయణ రెడ్డి జయంతిని హనుమాన్‌నగర్ వాసులు శనివారం జరుపుకున్నారు. ఈ సందర్భంగా సినారె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ జిల్లా నాయకుడు చల్ల వెంకటేశ్వర్ రెడ్డి, కాలనీవాసులు మొట్ల మనోహర్, కుమార్‌రెడ్డి, రాజ్‌కుమార్, వెంకటేష్, శ్రీకాంత్, రవికిరణ్, రాఘవరెడ్డి పాల్గొన్నారు.



ఆర్ట్స్ కళాశాలలో సినారెకు నివాళులర్పిస్తున్న ప్రిన్సిపాల్ అయిలయ్య, అధ్యాపకులు

అప్రమత్తంగా ఉండాలి

కాశిబుగ్గ: వర్షం కారణంగా నీట మునిగిన ప్రాంతాల్లో వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని వరంగల్ డీఎంహెచ్‌ఓ డాక్టర్ వెంకటరమణ సూచించారు. గ్రేటర్ వరంగల్ 35వ డివిజన్ పాడిమల్లారెడ్డి నగర్‌లో శనివారం వైద్య శిబిరాన్ని సందర్శించారు. ఏదైనా అనారోగ్య సమస్య వస్తే వెంటనే దగ్గరలోని ఆరోగ్య కేంద్రానికి వెళ్లాలని అన్నారు.

క్రైస్తవులపై దాడులకు నిరసనగా రేపు శాంతి ర్యాలీ



సమావేశంలో మాట్లాడుతున్న ఐజాక్

నయీంనగర్: దేశంలో క్రైస్తవులపై దాడులకు నిరసనగా త్రినగరి క్రైస్తవ సంఘాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో సోమవారం శాంతిర్యాలీ నిర్వహించనున్నట్లు రేవ డాక్టర్ ఐజాక్ తెలిపారు. హనుమకొండలోని గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్‌లో శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మణిపూర్ రాష్ట్రంలో జరుగుతున్న అవమానవీయ ఘటనలు దేశం తలదించుకునేలా ఉన్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. అలాంటి ఘటనలు మళ్లీ జరగకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దృష్టి పెట్టాలని విజ్ఞప్తి చేశారు. సోమవారం ఉదయం హనుమకొండ సీబీఐ మిషన్ హాస్పిటల్ నుంచి కలెక్టరేట్ వరకు శాంతి ర్యాలీ నిర్వహించనున్నట్లు వివరించారు. సమావేశంలో రేవ జోసెఫ్ ప్రభాకర్, జాన్ మార్కండేయ, ఎంఎస్.రాజు, ఇమ్మాన్యుల్, దీన్‌దయాల్, మాజీ కార్పొరేటర్ బోడ డిన్నా, దయాకర్, దానం, వినయ్, క్రిస్టోఫర్, జీవన్ తదితరులు పాల్గొన్నారు.

పారిశుద్ధ్య పనులు చేపట్టాలి

కరీమాబాద్: ఇళ్లల్లోకి వరద చేరిన క్రమంలో ఈగలు, దోమలు వ్యాప్తి చెందకుండా పారిశుద్ధ్య చర్యలు చేపట్టాలని అధికారులను ఎమ్మెల్యే అరూరి రమేష్ ఆదేశించారు. గ్రేటర్ పరిధిలోని 43వ డివిజన్ మంగళంకుంటను శనివారం సందర్శించారు. కార్యక్రమంలో కార్పొరేటర్ ఈదురు అరుణ, నాయకులు విక్టర్, ఉదయ్‌కిరణ్, స్పందన, యాకుబ్‌ఖాన్, షణ్ముఖరెడ్డి, క్రాంతి, బాబు, రవి, హనుమాన్‌రెడ్డి, జగపతిరావు, రాకేష్, సారంగం, కిరణ్, సజ్జు, ఉమేష్ తదితరులు పాల్గొన్నారు.

బాధితులకు ఎమ్మెల్యే పరామర్శ

హసన్‌పర్తి: భారీ వర్షాలకు 56వ డివిజన్‌లోని జవహర్‌కాలనీ, టీఎన్జీవోస్ కాలనీ -2, వెంకటేశ్వర కాలనీ, పరిమళ కాలనీ, రేణుక ఎల్లమ్మ కాలనీల్లో ఆస్తి నష్టం జరిగింది. బాధితులను వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ పరామర్శించారు.

ప్రాజెక్టులు పూర్తి చేసేది మేమే..

ఎల్కతుర్తి: కాంగ్రెస్ అధికారంలోకి రాగానే గౌరవెల్లి, గండిపెల్లి ప్రాజెక్టు పనులను పూర్తి చేసి హుస్నాబాద్ నియోజకవర్గంలోని ప్రతీ గుంటకు, ఎకరానికి సాగు నీరందిస్తామని మాజీ ఎమ్మెల్యే అల్గిరెడ్డి ప్రవీణ్‌రెడ్డి అన్నారు. భీమదేవరపల్లి మండలం విశ్వనాథ కాలనీలో శనివారం పల్లెపల్లెకు ప్రవీణన్న, గడప గడపకు కాంగ్రెస్ కార్యక్రమంలో భాగంగా ఆయన పర్యటించారు. ముందుగా గ్రామంలో పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే అమలు పరిచే సంక్షేమ పథకాల కరపత్రాలను ప్రజలకు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ హయాంలో గౌరవెల్లి, గండిపెల్లి ప్రాజెక్టుల పనులను 75శాతం పూర్తి చేస్తే పదేండ్ల నుంచి పాలిస్తున్న బీఆర్‌ఎస్ ప్రభుత్వం పావులవంతు పనులను పూర్తి చేయకుండా ప్రజలను మభ్యపెడుతుందన్నారు. హుస్నాబాద్ నియోజకవర్గం అభివృద్ధిపై రాష్ట్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేకుండా నిర్లక్ష్య ధోరణి అవలంభిస్తుందని విమర్శించారు. వర్షం కురిస్తే రోడ్లన్నీ బురదమయమై నడువలేని పరిస్థితిలో ఉన్నాయని, సీసీరోడ్లు వేయడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందన్నారు. సిద్దిపేట జిల్లాలో మంత్రి కేటీఆర్ నాలుగు ప్రాజెక్టులు పూర్తిచేసుకున్నారని, హుస్నాబాద్ నియోజకవర్గంలో రెండు ప్రాజెక్టులను పూర్తి చేయడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆరోపించారు. దేవాదుల ప్రాజెక్టు ద్వారా సాగు నీరందించడంలో రాష్ట్ర ప్రభుత్వం జాప్యం చేస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వం గ్యాస్, నిత్యవసర వస్తువు ధరలు, చమురు ధరలు విపరీతంగా పెంచి సామాన్య ప్రజలపై పెనుభారం మోపిందన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే పేద ప్రజలకు రూ. 500లకే గ్యాస్ సిలిండర్ అందజేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు అయిలయ్య, కేతిరి లక్ష్మారెడ్డి, ఓమిశెట్టి కొమురయ్య, మంగ రామచంద్రం, చీకట్ల రాజయ్య, కనుకయ్య, సుదర్శన్‌రెడ్డి, అదారి రవి ఆ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



కరపత్రాలు పంపిణీ చేస్తున్న ప్రవీణ్‌రెడ్డి

యాదవులందరూ ఏకమవ్వాలి



వాల్‌పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

కమలాపూర్: త్వరలో జరగనున్న ఎన్నికల నేపథ్యంలో యాదవులందరూ ఏకమై రాజకీయశక్తిగా ఎదగాలని యాదవ విద్యావంతుల వేదిక హుజూరాబాద్ నియోజకవర్గ అధ్యక్షుడు పాక కుమారస్వామి యాదవ్ పిలుపునిచ్చారు. యాదవులు రాజకీయ, ఆర్థిక, సాంస్కృతిక వాటా కోసం ఉద్యమించాల్సిన అవసరం ఉందన్నారు. రాజకీయాల్లో యాదవుల వాటాకై మండల కేంద్రంలో శనివారం రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించి ఆగస్టు 13వ తేదీన నిర్వహించతలపెట్టిన యాదవ యుద్ధభేరి వాల్‌పోస్టర్ ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడారు. 18 శాతం జనాభా కలిగి ఉన్న యాదవ, యాదవ ఉపకులాలు జనాభా దామాషా ప్రకారం రాజకీయ, ఆర్థిక, విద్య, ఉద్యోగ, సామాజిక, సాంస్కృతిక రంగాల్లో వెనుకబడ్డారని అన్నారు. రానున్న ఎన్నికల్లో అన్ని పార్టీలు యాదవులు, యాదవ ఉపకులాలకు 22 ఎమ్మెల్యే, 7 ఎమ్మెల్సీ, 5 ఎంపీ సీట్లు కేటాయించాలని డిమాండ్ చేశాఉ. యాదవ కార్పొరేషన్ ఏర్పాటు చేసి రాష్ట్ర బడ్జెట్‌లో యాదవులకు 18 శాతం నిధులు కేటాయించాలని, ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు రద్దు చేసి యాదవులు, యాదవ ఉపకులాలకు ఎస్‌ఎన్‌టీ రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం మండల ప్రచార కమిటీని ఏర్పాటు చేశారు. ప్రచార కమిటీ కన్వీనర్‌గా కాల్వ సమ్మయ్య, సభ్యులుగా పాక చంద్రమౌళి, మేకల కుమారస్వామి, ఎర్రగొల్ల రవి, మేకల రవి, కుమారస్వామి, అయిలయ్య, బాషబోయిన రమేష్, పాక కుమారస్వామిలను నియమించినట్లు ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు.

భక్తిశ్రద్ధలతో మొహర్రం వేడుకలు

పరకాల / ఆత్మకూరు / దామెర / కమలాపూర్: పట్టణంలో మొహర్రం వేడుకలు శనివారం ముగిశాయి. ముస్లింలు స్థానిక ఈద్గాలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం హజ్రత్ హుస్సేన్ చేసిన ప్రాణత్యాగాలను ముస్లింలు స్మరించుకున్నారు. పరకాల బస్టాండ్ కూడలిలో పాలతో తయారు చేసిన షర్బత్‌ను స్థానిక ప్రజలకు ఉచితంగా పంపిణీ చేశారు. బీఆర్‌ఎస్ మైనారిటీ సెల్ అధ్యక్షుడు బియాబానీ, మాజీ కో ఆప్షన్ సభ్యుడు ఖాజామొద్దీన్, బీఆర్‌ఎస్ అధికార ప్రతినిధి మక్సూద్ అలీ, ఇమాం అజీజొద్దీన్, కౌన్సిలర్లు సంపత్‌కుమార్, బీఆర్‌ఎస్ నాయకులు రఘుపతి, రాజుతో పాటు పట్టణ ముస్లింలు పాల్గొన్నారు. అలాగే ఆత్మకూరు మండల కేంద్రంలో ముస్లింలు పీరీలను ఊరేగించారు. భక్తులు దట్టీలు కట్టి మొక్కులు చెల్లించుకున్నారు. దామెర మండల కేంద్రంలో వైస్ఎంపీపీ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ప్రజలందరూ సుఖశాంతులతో ఉండాలని వేడుకున్నట్లు తెలిపారు. బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు గండు రాము, పీఏసీఎస్ చైర్మన్ బొల్లు రాజు, సర్పంచ్ గోగుల సత్యనారాయణరెడ్డి, యూత్ అధ్యక్షుడు రాజు, దుర్గంపేట్ గ్రామాభివృద్ధి కమిటీ చైర్మన్ పురాణం ఈశ్వర్, ముస్లిం మతపెద్దలు, గ్రామస్తులు, యువకులు పాల్గొన్నారు.



పరకాల : షర్బత్ పంపిణీ చేస్తున్న ముస్లింలు

పత్తి, బియ్యం వరద పాలు

శాయంపేట : ఇటీవల కురిసిన భారీ వర్షాలకు మండలంలోని గట్లకానిపర్తి గ్రామంలోని పీతలవాగు సమీపంలో గల దళిత కాలనీ నీట మునగగా కాలని వాసులను పునరావస కేంద్రాలకు తరలించారు. శనివారం వరద తగ్గడంతో బాధితులు తమ ఇళ్లలోకి చేరుకున్నారు. వరద నీరు ఇళ్లలోని చేరుకొని నిత్యావసర సరుకులు, ఇతర సామాగ్రి తడిసిపోయాయని వాపోయారు. గ్రామానికి చెందిన తప్పట్ల మొగిలి ఇంట్లో సామాగ్రితో పాటు 50 బస్తాల పత్తి, బొట్ల పోశాలు ఇంట్లో 5 క్వింటాళ్ల బియ్యం తడిసి ముద్దయ్యాయి. భారీ వర్షం తమను తీవ్ర నష్టాలోకి నెట్టిందని బాధితులు వాపోయారు.



తడిసిన పత్తి వద్ద రైతు



తడిసిన బియ్యం ఆరబోస్తున్న మహిళ

బీజేపీ కార్యకర్తల సంబురాలు

పరకాల: బీజేపీ రాష్ట్ర మాజీ అధ్యక్షుడు, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్‌కి పదోన్నతి కల్పించి జాతీయ ప్రధాన కార్యదర్శిగా నియమించగా స్థానిక బీజేపీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే మొలుగూరి భిక్షపతి ఆధ్వర్యంలో ఆ పార్టీ కార్యకర్తలు శనివారం సంబరాలు జరుపుకున్నారు. బాణసంచా కాల్చి స్వీట్లు పంపిణీ చేశారు. బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గురుప్రసాద్, భద్రాద్రి కొత్తగూడెం అసెంబ్లీ ప్రభారి మేఘనాథ్, 22వ కౌన్సిలర్ భద్రయ్య, పట్టణ ప్రధాన కార్యదర్శి నిరంజన్, మున్సిపల్ మాజీ చైర్మన్ రాజభద్రయ్య, మాజీ సర్పంచ్ సతీష్‌కుమార్, పట్టణ నాయకులు పాల్గొన్నారు.

మోరంచపల్లికి పంచాయతీ సిబ్బంది

శాయంపేట : ఇటీవల కురిసిన భారీ వర్షాలకు ఉధృతంగా ప్రవహించిన వరద నీటితో భూపాలపల్లి మండలం మోరంచపల్లి పూర్తిగా జలమయంగా మారిన విషయం తెలిసిందే. వరద ఉధృతికి కొట్టుకొచ్చిన చెత్తా, చెదారంను తొలగించేందుకు ఎమ్మెల్యే రమణారెడ్డి, జెడ్పీచైర్‌పర్సన్ గండ్ర జ్యోతి ఆదేశానుసారం ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి మండలంలోని వివిధ గ్రామాల జీపీ సిబ్బందిని మోరంచపల్లికి తరలించారు.

WANTED
VMR HOSTEL
రాంపూర్, వరంగల్
నందు పని చేయుటకు
• Warden (M/F)
• వంట మనిషి
వెంటనే కావలెను
Cell: 9849224169

సాక్షి
సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
వరంగల్ అర్బన్:
9951602875 9505507575
9010299096 9553955722
Office mail : wglsakshiadvt@gmail.com

సాక్షి
పాఠక మహాశయులకు విజ్ఞప్తి
మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా లేక సాక్షికి బదులుగా ఇతర దిన పత్రికలు వేస్తున్న యెడల ఈ ఫోన్ నంబర్లకు ఉదయం 7.00 గం॥ల నుండి రాత్రి 8.00 గం॥ల లోపు తెలుపగలరు. వెంటనే తగు చర్యలు తీసుకోబడును.
ఎన్. కల్యాన్ (S.R) : 8686236437 (ఎల్కతుర్తి)
కె. సుధాకర్ (A.C.O) : 9177258410 (హన్మకొండ)